# ప్రయోగం

గోపాలనికి సంతోషంగా వుంది. ఛాతి ఎకరంబాతిక వైశాల్యం పెరిగింది. నిరాశకి ప్రత్యక్ష నిర్వచనంలా వుండే గోపాలం ఇప్పుడు ఉత్సాహం తప్ప ప్రపంచంలో మరేదీ లేదంటున్నాడు. అతని చేతులు చకచకా పనిచేస్తున్నాయి. గుండెల్లోంచి తన్నుకొస్తున్న ఆనందాన్ని పెదాలమీద ప్రతిబింబిస్తూ అందర్నీ పలకరిస్తున్నాడు. వెయ్యి కొవ్వొత్తుల కాంతితో మెరుస్తూ,చురుగ్గా ఇటూ అటూ కదుల్తున్న కళ్ళు ఎవరిగురించో ఎదురు చూస్తున్నట్టున్నాయి. అరుగో వంద గజాల దూరంలో రామ్మూర్తి మేష్టారు. ఒక్కసారిగా అతనిలో ఉత్సాహం. రామ్మూర్తి మేష్టారు వచ్చేసారు.

"ఏమోయ్ గోపాలం' ఎలా వుంది?"

"చాలా ఇదిగా ఉంది సార్. నేను కూడా పనికొస్తానని నమ్మకం కలిగింది. ఇది మీ చలవ మాష్టారూ!" అంటూ కప్పులో టీ ఇచ్చాడు.

"నాదేముందోయ్. సలహా ఇవ్వడం వరకే. ఆచరించింది నువ్వు. విష్ యూ ఆల్ ది బెస్ట్!"

"థాంక్స్ సార్!"

"సర్వీస్ విత్ ఎ స్మైల్. నీ ముఖంలో చిరాకు ఎప్పుడూ కనిపించనివ్వకు. లోకం ఆనందాన్ని పంచుకోడాని కొస్తుంది కానీ, నీ చిరాకునీ, దుఃఖాన్ని పంచుకోడానికి రాదు. చిరాకు వ్యాపారాన్ని బలి తీసుకుంటుంది. చిరునవ్వు అయస్కాంతంలా ఆకర్షిస్తుంది. ఎప్పుడూ మర్చిపోకు"

"తప్పకుండా మేష్టారూ!"

"వస్తానోయ్ మరి. టీచాలా బావుంది. మేన్టెయినిట్ వన్స్ ఎగైన్ ఆల్ ది బెస్ట్" అని వెళ్ళిపోయారు రామ్మూర్తి మేష్టారు

గోపాలం ఇప్పుడు ఆనందం. ఆత్మస్థయిర్యం రూపుదాల్చి నట్టున్నాడు. అతను కాళ్ళు భూమ్మీద బలంగా ఆన్చి రామ్మూర్తి మేష్టారు వెళుతున్నవైపు చూస్తూ నిలుచున్నాడు.

గోపాలం అతని తల్లిదండ్రులకి మూడో మగపిల్లవాడూ ఆఖరిసంతానమూ. అతనికిద్దరు అన్నలూ, ఇద్దరు అక్కలూ. అతని తండ్రి ఒక ప్రైవేటు కంపెనీలో టైపిస్ట్‌గా పనిచేసి గోపాలం బి.ఎ పరీక్షలు రాస్తున్నప్పుడు రిటైరయ్యాడు. గోపాలం పెద్దన్నయ్య మెట్రిక్ పాసయి పెరుగుతున్న కుటుంబాన్ని చూసి పోస్టల్



భైరవయ్య

డిపార్టుమెంటులో చేరాడు. రెండో అన్నయ్య ఎల్.ఎమ్.ఇ.చదివి బి.హెచ్.పి.వి. దగ్గర ఒక చిన్న ఫ్యాక్టరీలో మెకానిక్‌గా చేరాడు. ఉన్న దాంట్లోనే ఇద్దరు ఆడపిల్లలకీ ఉద్యోగాలు చేస్తున్న వాళ్ళకిచ్చి పెళ్ళి అయిందనిపించాడు. గోపాలం ఆఖరివాడు కావడంతో అతనైనా పై చదువులకి పంపిద్దామనుకున్నారు. ఇంటరయ్యాక ఎంత ప్రయత్నించినా ఇంజనీరింగ్‌కి సీటు దొరక్కపోతే మాథమెటిక్స్ గ్రూపు తీసుకుని బి.ఏలో చేరాడు గోపాలం.

గోపాలం మొదట్నించీ చాలాహుషారుగా వుండేవాడు. అతనికీ రామ్మూర్తి మేష్టారికీ చిత్రంగా స్నేహం కలిసింది.

గోపాలం బి.ఏ ఫైనలియర్లో వున్నప్పుడు రామ్మూర్తి మేష్టారు మేథమెటిక్స్ లెక్చరర్‌గా వచ్చారు. మొదటిరోజు క్లాసు తీసుకోడానికి వచ్చినప్పుడు, గోపాలం బోర్డుదగ్గర నిలబడి సీరియస్‌గా క్లాసు తీసుకుంటున్నాడు.

రామ్మూర్తి మేష్టారు చూడటానికి కుర్రాడిలా, సన్నగా, పొట్టిగా వుంటారు. దుస్తులుకూడా అతి మామూలుగా వుంటాయి. కాటన్ పాంట్, షర్టు, కాళ్ళకి చెప్పులు. ఆయన క్లాసుకొస్తూ - ఇద్దరు స్టూడెంట్స్ తొంగిచూస్తూ, తన్ని చూడగానే క్లాసులోకి జారుకోవడం గమనించాడు. క్లాసురూము దగ్గర కొచ్చేసరికి విషయమర్థమైంది

గుమ్మందగ్గర నిలబడి "మే ఐ కమిన్ ప్లీజ్" అన్నారు

గోపాలంతలెత్తి సీరియస్‌గాచూసి "యూ ఆర్ లేట్. కొత్తగా చేరారా?"అన్నాడు.

"అవునండి!"అని నవ్వకుండా చెప్పారు రామ్మూర్తి మేష్టారు.

"ఓ.కే.సిడవున్! నవ్ బోయిస్ కమింగ్ టు ది ప్రోబ్లమ్" అని క్లాసు తీసుకోటం ప్రారంభించాడు గోపాలం

రామ్మూర్తి మేష్టారు సీరియస్‌గా వెనక బెంచీలో కూర్చున్నారు. అక్కడ కూర్చున్న కుర్రాళ్ళు కొంచెం జంకుతూ జరిగి దూరంగా సర్దుకున్నారు.

అందరికీ ఏదో జరుగుతుందని ఆత్రుతగా వుంది.

గోపాలానికి మెల్లిగా వణుకు ప్రారంభమయింది పైకి అది తెలియనివ్వకుండా ధైర్యాన్ని నటిస్తున్నాడు.

రామూర్తి మేష్టారు కోప్పడతారేమో సరదాగా కాస్సేపు గొడవ చెయ్యొచ్చు అనుకున్నారంతా. ఆయన ఏమీ మాట్లాకుండా కూచుని పాఠం వింటుంటే అందరికీ ఏమిటోలా వుంది. ఆయన వాళ్ళని మోసం చేసినట్టు, కుర్రవెధవల్ని చేసినట్టు అనిపించింది. ఆయనేదో తమకందని ఎత్తులో వున్నట్టనిపించింది.

గోపాలానికి చాలా ఇబ్బందిగా వుంది. పంటి బిగువున ఒక అరగంట ప్రాబ్లమ్ సాల్వ్ చేస్తూ, స్టెప్స్ వివరిస్తూ. లెక్చరిచ్చాడు.

అంతసేపూ క్లాసంతా నిశ్శబ్దంగా జరగబోయేదాన్ని ఊహించుకుంటూ ఉత్కంఠతతో కూచునుంది.

ఆ నాటకాన్ని ఇక సాగించే ఓపిక, ధైర్యంలేక గోపాలం ఆగిపోయాడు. అప్పుడు రామూర్తి మేష్టారు లేచిమెల్లగా





కోల్గేట్ తాలూకు నమ్మకమైన ఫార్ములా మీ నోటి శ్వాస శుభ్రంగా, తాజాగా వుండేలా చేస్తుంది...
మీ పళ్లు ఆరోగ్యంగా, దృఢంగా వుండేలా చేస్తుంది.

**ఎలాగో చూడండి:**

మీ పళ్లలో ఇరుక్కుపోయిన ఆహారపు తునకల్లో దుర్వాసన, దంతక్షయం కలిగించే సూక్ష్మజీవులు పెరుగుతాయి.

కోల్గేట్‌లోని అద్వితీయమైన శక్తి గల నురుగు లోతుగా చొచ్చుకుపోయి, హానికరమైన ఆహారపు తునకలనీ, సూక్ష్మజీవులనీ తొలగిస్తుంది.

ఫలితం: ఆత్మవిశ్వాసాన్నిచ్చే తాజా శ్వాస, దంతక్షయం నుంచి రక్షణ, ఆరోగ్యమైన గట్టి పళ్లు.

గుర్తుంచుకోండి, ప్రతిసారీ భోజనం కాగానే కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో పళ్లు బ్రష్ చేసుకోండి. నోటి దుర్వాసన పోగొట్టుకోండి...దంతక్షయాన్ని ఎదుర్కోండి.

GKSE 382.86 TL

డయాస్ దగ్గరకి నడుచుకుంటూ వెళ్ళారు. అందరూ ఊపిరి బిగపట్టి వున్నారు. గోపాలం కుర్చీ గట్టిగా పట్టుకున్నాడు. అతని కాళ్ళు సన్నగా వణుకుతున్నాయి. రామ్మూర్తి మేష్టారు డయాస్ మీదికి వెళ్ళి, 'వెల్‌డన్ మై ఫ్రెండ్. ప్రాబ్లమ్ బాగా ఎక్స్‌ప్లయిన్ చేసావు. యువర్ గుడ్‌నేమ్' అన్నారు.

'గోపాలక్రిష్ణ' అన్నాడు గోపాలం నోరు పెగుల్చుకుని.

'నాపేరు రామ్మూర్తి. కొత్తగా వచ్చిన మీ మాథమెటిక్స్ లెక్చరర్ని. అయామ్ వెరీహేపీ విత్‌యువర్ పెర్‌ఫార్మెన్స్. టేక్ యువర్ సీట్.'

గోపాలం బుద్ధిమంతుడిలా తలొంచుకుని వచ్చి కూర్చున్నాడు.

'నవ్‌మై ఫ్రెండ్. ఈ కాలేజీలో ఇటువంటి నావెల్‌మెథడ్ వుంటుందని నేనూహించలేదు. రియల్లీ ఇట్స్‌గ్రేట్. ప్రతిసారీ ఒక స్టూడెంట్ వచ్చి ఇలా ప్రాబ్లమ్ చెప్తూ వుంటే మీరందరూ కూడా ఒక రామానుజం అవుతారు. ఓకె.. ఇప్పుడు మిమ్మల్ని మీరు పరిచయం చేసుకోండి.' అన్నారు రామ్మూర్తి మేష్టారు.

ఆ సాయంత్రం గోపాలం, మరి కొందరు స్టూడెంట్స్ క్షమాపణ చెప్పుకోడానికి వెళితే ఆయన నవ్వేసి, 'స్టూడెంట్ లైఫ్ నాకూ తెలుసోయ్- మర్చిపోండి. ఆత్మవిశ్వాసం మటుకు మర్చి పోకండి,' అన్నారు.

అప్పట్నుంచీ గోపాలం తరుచు రామ్మూర్తి మేష్టారితో కాలం గడిపేవాడు. ఆయన చెప్పే సిద్ధాంతాలు కొత్తగా, ఆసక్తికరంగా వుండేవి. ప్రతి సమస్యనీ అనేక కోణాల్లోంచి ఆలోచించే వారాయన. మూర్ఖత్వాన్ని, మూఢవిశ్వాసాల్ని ఏ విషయంలోనూ సహించే వారు కాదు. ఎప్పుడూ ఏదో చదువుతూ వుండేవారు. ఆయనతో సమయం చాలా తొందరగా గడిచి పోయినట్టనిపించేది గోపాలానికి.

గోపాలం బి ఏ సెకండు క్లాసులో పాసయ్యాడు గోపాలం తండ్రి రిటైరయ్యాడు. ఎమ్మే చదవాలని గోపాలానికున్నా ఆర్థిక స్తోమత చాల లేదు. అన్నగార్ల సంపాదన కూడా అంతంత మాత్రమే। తండ్రికి సహాయంగా పెద్దన్నయ్య ఇంతకాలం వున్నాడు. తండ్రికి ఉద్యోగముంటే గోపాలం ఎమ్మేలో చేరేవాడు. ఇప్పుడు అడగడానికి కూడా ధైర్యం చాల్లేదు.


బి.ఏ రిజల్ట్సు వచ్చాక, 'ఏం చేస్తావురా' అని పెద్దన్నయ్య అడిగాడు

'ఉద్యోగంలో చేరతా' అన్నాడు గోపాలం

'సరే మంచిదే'

ఎమ్మేలో చేరమంటాడేమో అనుకున్నాడు గోపాలం అనకపోయేసరికి అతను నిరుత్సాహ పడ్డాడు అదే విషయం రామ్మూర్తి మేష్టారితో అంటే, "గోపాలం నువ్వు మీ అన్నయ్యని అర్థం చేసుకోడానికి ప్రయత్నించు. ఉద్యోగంలో చేరిన పది సంవత్సరాల్నించి మీ నాన్నగారికి అండగా నిలబడ్డాడు. మీ అక్కయ్యల పెళ్ళిళ్ళు, మీ చిన్నన్నయ్యదీ నీదీ చదువులు, ఇవన్నీ తట్టుకున్నాడు అత






లింక్
ఆయింట్‌మెంట్
పాదముల పగుళ్లను మాన్చును
● శుద్ధ ఆయుర్వేద తయారీ
● పది రోజులలో స్వస్థత!

లింక్ లాబొరేటరీస్, జగదీష్ మార్కెట్, ఆబిడ్స్, హైదరాబాద్

నికి పిల్లలున్నారు. ఇకనుంచైనా వాళ్ళ సంగతి చూడాలికదా. త్యాగం కూడా కొంతవరకే బావుంటుంది. ఆ తరవాత ఇబ్బందవుతుంది. అందుకని నువ్వు బాధపడటం కన్నా అవతలి వాళ్ళ గురించి ఆలోచించడం నేర్చుకోవాలోయ్. సరే ఏం ఉద్యోగం చేస్తావు." అన్నారు.

"ఏమోనండీ.ఎంప్లాయిమెంట్ఎక్చేంజిలో రెజిష్టరు చేయించుకోవాలి. ఎక్కడైనా ప్రయత్నించాలి" అన్నాడు గోపాలం.

అతని గొంతుకలో నిరాశని గమనించారు రామ్మూర్తి మేష్టారు.

"బాధపడకోయ్. అలా నిరుత్సాపడతావెందుకు. యూఆర్ స్టిల్‌యంగ్."

"అదికాదు మేష్టారు. ఎమ్మేలో చేరలేదని బాధంతగా లేదు. ఉద్యోగం దొరకడం అంత సులభం కాదు కదండీ"

'ఉద్యోగం ఎందుకు చేస్తారోయ్'

'అదేవిటి మేష్టారు అలా అడుగుతారు'

'అవునోయ్. బతకడం కోసమే కదా ఉద్యోగం చేసేది.'

'అవునండి'

'బతకడానికి ఉద్యోగమే చెయ్యనక్కర్లేదోయ్. ఇతర్లని మోసం చెయ్యకుండా ఏవృత్తైనా చేసుకోవచ్చు. వృత్తికి అగౌరవమంటూ లేదోయ్.'

చిత్రంగా చూసాడు గోపాలం.

'ఆలోచించుకోవోయ్' అని వెళ్ళిపోయారు రామ్మూర్తి మేష్టారు.

ఆయన మాటలు వెంటనే అర్థం కావు గోపాలానికి.

గోపాలం చాలాచోట్ల ప్రయత్నంచేసాడు ఇంటర్వ్యూలకి వెళ్ళాడు. అనుభవం లేకపోవటంచేత, అతనికన్నా మిగతావాళ్ళకి కొన్ని అధికృతలుండడంచేత అతనికి ఉద్యోగం దొరకలేదు. అతను బి. ఏ. పట్టా పుచ్చుకొని సంవత్సరం దాటింది. తోచనప్పుడల్లా రామ్మూర్తి మేష్టార్ని కలవడం గోపాలానికి అలవాటు. అప్పుడప్పుడు రామ్మూర్తి మేష్టారే గోపాలం ఇంటికి వస్తూవుండేవారు.

'ఏమయిందోయ్ నీఉద్యోగ ప్రయత్నం' అని ఆయన అడుగుతూ వుండేవారు.

'ఉద్యోగాలన్నీ నే వెళ్లేసరికి పారిపోతున్నాయ్ మేస్టారూ' అని నవ్వేవాడు. ఆ నవ్వులో జీవం వుండేదికాదు.

'పెసిమిజమ్ పనికిరాదోయ్. అది చాలా ప్రమాదకరమైంది. మనిషిని మెల్లిగా నాశనం చేస్తుంది.'

'ఇన్ని ఇంటర్వ్యూలకి వెళుతున్నాను. ఏటక్క ఉద్యోగానికి పనికిరానా మేస్టారూ'

'ఆశ వదులుకోకూడదోయ్.'

'ఏం చూసుకుని ఆశపడమంటారు మేస్టారూ'

'ఛ వాడివోయ్. ఉద్యోగమొక్కటేనా బతకడానికిమార్గం. ఏదన్నా చెయ్యొచ్చు. చిన్నవ్యాపారం పెట్టుకోవచ్చుగదోయ్'


'వ్యాపారానికైనా మదుపు కావాలి కదా మేస్టారూ అయినా వ్యాపారానికయినా కొన్ని తెలివితేటలుండాలి కదండీ'

'తెలివి ఎక్కడ్నుంచోరాదోయ్ - మనం పెంచుకోవడంలో వుంది.'

'ఏమోమేస్టారూ. నాకు అయోమయంగా వుంది'

'బెంగపెట్టుకోకోయ్. పాజిటివ్‌గా ఆలోచించు. నేనుకూడా ప్రయత్నంచేస్తున్నా






నీకోసం. నే చెప్పిందికూడా కొంచెం ఆలోచించు.'

ఈ రకంగా వాళ్ళిద్దరి మధ్య సంభాషణ నడుస్తూ వుండేది.

గోపాలంలో రోజురోజుకీ నిరుత్సాహంపెరిగిపోతోంది. 'తనుఎందుకూ పనికిరాడు' అనే భావం అతన్ని దొలుస్తోంది. అతను కాస్త ఉత్సాహంగా వుండేది రామ్మూర్తి మేస్టారితో వున్నంత సేపే.

ఆ రోజు ఒక కంపెనీకి ఇతని పేరు ఎంప్లాయిమెంట్ ఎక్చేంజి వాళ్ళు పంపించారు. ఉన్నవి రెండు పోస్టులు. అందులో ఒకటి రిజర్వుడు వేకెన్సీ. వెళ్ళింది పదిహేనుగురు. అందులో ఆరుగురు ఎమ్మే చదివినవారు. ఆ ఉద్యోగం గోపాలానికి రాలేదు. వస్తుందని అనుకోకపోయినా చాలా నీరసం వచ్చింది గోపాలానికి. ఏంచెయ్యాలో తెలియని స్థితిలో రామకృష్ణా బీచ్‌లో కూర్చున్నాడు.

అతనికి రామ్మూర్తి మేస్టారి మాటలు గుర్తుకు వస్తున్నాయి. 'ఉద్యోగమంటే ఏదో కంపెనీలోనో, ఆఫీసులోనో-గుమాస్తాగానో ఆఫీసరుగానో పనిచెయ్యడమేకాదోయ్. లోతుగా ఆలోచిస్తే ప్రతి వృత్తీ ఉద్యోగమే. అందరూ ఆఫీసులకి కంపెనీలకి ఎగబడితే మొత్తం జనాభాకి ఎన్ని ఆఫీసులు, కంపెనీలు పెట్టాలోయ్ మరి మిగతా వృత్తులు నిత్యం మనకి కావాల్సిన వస్తువులు, దుకాణాలు ఇవన్నీ ఎవరుచూస్తారోయ్. పనంటూ చెయ్యడానికి పూనుకుంటే సమాజానికి సమ్మతంగా వుంటే ఏపనయినా చెయ్యొచ్చు. అందులో సిగ్గుపడాల్సింది ఏమీలేదోయ్.

పదేపదే అవేగుర్తుకువస్తున్నాయ్. అతనికి అసహనంగా వుంది. ఏంచెయ్యాలో, ఏం నిర్ణయించుకోవాలో తెలియటంలేదు. ఆయన చెప్పే కొన్ని పన్లు చెయ్యడానికి మొహమాటం, నలుగురూ చూసి నవ్వుతారేమో అన్న అనుమానం మనసుని పట్టి పీడిస్తున్నాయి. అతనికి చికాగ్గా వుంది.

ఇసకలో పిచ్చిగీతలు గీస్తూ సముద్రం కేసి చూస్తున్నాడు. భుజంమీద ఎవరిదో చెయ్యిపడితే చూసేసరికి రామ్మూర్తి మేస్టారు.

'ఏమిటోయ్ అలాకూర్చున్నావు. మీఇంటి కెళితే నువ్వింకా రాలేదన్నారు. ఇక్కడుండొచ్చని ఇలా వచ్చాను.'

గోపాలం గొంతులో ఏదో అడ్డుపడ్డట్టయింది. అతని కళ్ళు తడిగా వున్నాయి.

'ఛఛ అదేమిటోయ్. ఆఉద్యోగం వస్తుందని నువ్వనుకోలేదుగా. భలేవాడివే. ఇదిగో ఆ బఠాణీల వాణ్ణి ఇలా పిలవ్వోయ్'

రామ్మూర్తి మేస్టారు దగ్గరగుంటే తెలియకుండా అతనిలో చలనం కలుగుతుంది

'ఇప్పుడు చెప్పవోయ్ ఏంజరిగిందో'

'ఏముంది మేస్టారూ మామూలే. ఇక నాకు ఉద్యోగం రాదుసార్!'

'ఆశ వదులుకో కూడదోయ్. హోప్ లేని బతుకు పోపులేని కూరలాంటిది' అని నవ్వాడు రామ్మూర్తి మేస్టారు.

గోపాలంకూడా నవ్వాడు.

'ఒకటే ఓపెన్ వేకెన్సీ మేస్టారూ. అదికాస్తా ఓ ఎమ్మేవాడు కొట్టేశాడు. ఎమ్మేవాళ్లకూడా క్లర్కు పోస్టులకొస్తే ఎలాగండీ.'

'తప్పేముందోయ్ ఉద్యోగానికి మినిమమ్ క్వాలిఫికేషన్ వుందిగానీ మాక్సిమమ్ లేదుగా. అసలుతప్పంతాఅందరూ ఉద్యోగాలకి ఎగబడటంలో వుందోయ్'

'చదువుకుని ఉద్యోగాలు రాకపోతే ఇంకేం చేస్తారు మేస్టారూ.'

'ఉద్యోగం రాకపోతే ఇంకేం లేవుటోయ్ చెయ్యడానికి.'

'ఇంకేంచేస్తారు మాస్టారూ. వృత్తిపన్లు కాలేజీలో నేర్పరు. చదివిన చదువులకి ఉద్యోగాలు లేవు. తెలియని వాటిల్లో దిగితే సుఖమేవింటుంది చెప్పండి. తెలియని పన్లోసంతృప్తి వుండొద్దామేస్టారూ'

'సుఖమనేది అనుకోవడంలో వుంది. సుఖానికి నిర్వచనం కష్టమోయ్ సంతృప్తికి అది అంతం లేవు. సంతృప్తి అనుభవించాల్సిందేకాని చెప్పడానికి కుదరదోయ్.'

'ఏమిటో మేస్టారూ మీ మాటలు ఓ పట్టాన అర్థం కావు' రామ్మూర్తి మేష్టారు సన్నగా నవ్వారు.

'అదిపోనీండి మేస్టారు. నాకెలాగు వృత్తి విద్యరాదు. మీరు చెప్పినట్టు వ్యాపారం చెయ్యడానికి మదుపులేదు.'

'వ్యాపారానికి ఎంత మదుపు కావాలోయ్'

'కనీసం పాతికవేలన్నా వుండాలి కదండీ'

'పాతికవేలు లేకపోతే వ్యాపారం పెట్టలేవేమిటోయ్'

'ఏవ్యాపారం పెట్టమంటారు మేష్టారు'

'అద్సరేకానీ, నీకు టీ పెట్టడం వచ్చోయ్'

'వచ్చు. అదెందుకు మాస్టారూ'

"ఊరికే అడిగాలే.నీకో చిన్నవిషయం -అంటే నా ఫ్రెండుచేసిన పనిచెపుతాను వినవోయ్.

నాకు సీనియర్ ఒకడుండేవాడు. హైదరాబాద్‌లో. అతనుకూడా ఎమ్మే అప్లయిడ్ మాథమెటిక్స్ చదివాడు. నీలాగే ఉద్యోగాలకి ప్రయత్నించాడు.కారణాలేవైతేనేం ఉద్యోగం ఏదీరా లేదు. రెండేళ్ళు తిరిగాడు పాపం. ఉద్యోగాన్వేషణలో ఒకసారి ఏదో పనిమీదనే చదివిన కాలేజీకి వెళితే గేటుదగ్గరకెళ్ళి దుకాణం లోంచి, 'నమస్తే రామ్మూర్తిభాయ్' అని వినిపిస్తే 'ఎవరా పిలిచింది.' అనిచూస్తే మా ఫ్రెండు కిళ్ళీ దుకాణంలోంచి పిలుస్తున్నాడు. వెళ్ళాను. 'ఈ దుకాణం పెట్టాను భాయ్. నెలరోజులయింది. ఇంతవరకూ ఎనిమిదొందలు ఆదాయం అన్నాడు అదోయ్ గోపాలం"

'అదేంటి మాస్టారూ ఎమ్మే చదివి కిళ్ళీ దుకాణం పెట్టుకున్నాడా' అన్నాడు గోపాలం ఆశ్చర్యంగా.

"నేనూ అదే అడిగానోయ్. అతనేమన్నాడో తెలుసా. 'ఎంతప్పు భాయ్. నా సంపాదన నేనంపాదించుకుంటున్నా.ఎవరికి సలాం కొట్టాల్సిన అవసరంలేదు. డిగ్నిటీ ఆఫ్ లేబర్ భాయ్. ఇక్కడంతా మన ఓల్డు ఫ్రెండ్స్. మన ప్రిన్సిపాలే ఓపెనింగ్ సెరిమనీ చేశాడు! 'సాహసం చేసి మంచిపని చేశానన్నాడు! అందరూ ఉద్యోగాలకి పోతే ఉద్యోగాలెక్కడున్నాయ్ భాయ్. ఎవడి కాళ్ళమీద వాళ్ళు నిలబడటంలో మజా అనుభవిస్తే తెలుస్తుంది' అన్నాడు. అతను చెప్పిందినాకు నచ్చిందోయ్ గోపాలం."

- ఇన్ని రోజులుగా రామ్మూర్తి మేస్టారు చెప్తున్న దానిలో నిజం ఇప్పుడు కొట్టొచ్చినట్టుగా తెలుస్తోంది.

'నన్ను టీ గురించి ఎందుకడిగారు మేస్టారూ'

రామ్మూర్తి మేస్టారు నవ్వుకున్నారు. 'ఏంలేదోయ్ ఘన యూనివర్సిటీ చాలా పెద్దది. చాలా డిపార్టుమెంట్లున్నాయ్. అదీగాక ఈ ఊళ్లో ఆఫీసులు. కాలేజీలు కూడా ఎక్కువే వున్నాయి. ఎక్కడైనా ఒకచోట చిన్న టీ దుకాణం పెట్టుకుంటే బావుంటుంది కదా అని'

## "నేను"

స్పందిస్తే,
అక్షరాల్ని అందిస్తే,
ఛందస్సున బంధిస్తే!
నవ్వైతే,
అరవిరిసిన పువ్వైతే,
పెదవులపై కవ్విస్తే!
బ్రతుకైతే,
బ్రతుకంతా వెతలైతే,
ప్రతి నిముషం కతనౌతా!
కలమైతే,
వినిపించే గళమైతే,
ప్రభవించే వెలుగౌతా!

—మూర్తిరాజా.

గోపాలానికి ఏమిటోలాగనిపించింది. అదే అన్నాడు

'తప్పు లేద్దోయ్ గోపాలం. ఎవరి పని వాళ్లు చేసుకోవడంలోసిగ్గుపడాల్సింది ఏమీలేదు. నీ కాళ్ళమీద నువ్వు నిలబడ్డానికి ఎవరో ఏదో అనుకుంటారని నువ్వు బాధపడ్డం దేనికోయ్. చూసేవాళ్ళకు కొత్తగా వుంటుంది. ఎవరయినాఏదన్నా అంటే కమ్మగా ఓనవ్వు పారేయ్ వాళ్ళ మీద. అదే తరవాత అలవాటై పోతుంది. ఎంతకాలం వెక్కిరిస్తారోయ్ ఎవరైనా మటుకు. ఓపికుండద్దూ. నిన్ను చూసి ఇంతా కొంతమంది నీ అడుగుజాడల్లో నడిచినా ఆశ్చర్యముండదు.'

'కానీ మేస్టారు. చూస్తూ చూస్తూ...'

'చూస్తూ ఎవరూఏమీ చెయ్యలేరోయ్. అంతానువ్వనుకోవడంలో వుంది.'

'ఇంట్లో వాళ్లు ఒప్పుకోవాలి కదండీ'

'నువ్వు సిద్ధపడితే మిగతావి సమస్యలు కావోయ్'

'సిద్ధపడినా ముదుపు కావాలికదామేస్టారు'

'ఏంటోయ్. పందరూపాయల్తో కూడా ప్రారంభించొచ్చు. నువ్వు సరే అంటే నాకు తెలిసిన బ్యాంకు మేనేజరున్నాడు. అతనికి చెప్పి రెండు వేలిప్పిస్తాను. ఆలోచించుకో'

గోపాలం ఆ రోజు రాత్రంతా ఆలోచించాడు. ఎవరికాళ్ళ మీద వాళ్ళు నిలబడటానికి సిగ్గు పడాల్సిన అవసరం లేదని దృఢంగా నమ్మకం కలిగింది. గోపాలం నిశ్చయించుకున్నాడు. మర్నాడు తండ్రితో అన్నగార్లతో చర్చించాడు. అతన్ని పెద్దన్నయ్య ప్రోత్సహించాడు. తండ్రి అయిష్టంగానే ఒప్పుకున్నాడు వెంటనే రామ్మూర్తి మేస్టార్ని కలుసుకున్నాడు గోపాలం.

నెల రోజుల్లో ఆర్ట్సు కాలేజి ఎదురుగుండా టీ దుకాణం పెట్టాడు గోపాలం. రామ్మూర్తి మేస్టారు ఫస్ట్ కష్టమర్. ప్రిన్సిపాల్ అభినందించాడు. ఫ్రెండ్సంతా గురూ అప్పుడప్పుడు ఒక కప్పు ఫ్రీగా కొట్టిస్తూవుండు' అన్నారు.

గోపాలంలో మళ్ళీ హుషారు పుంజుకుంది.

గోపాలం టీ దుకాణం పెట్టి పదిరోజులయింది.

'గురూ ఒక టీ కొట్టు' అన్న మాటల్తో ఉలిక్కిపడి, నవ్వుతూ టీ అందించాడు గోపాలం.

* * *

కొడుకు : నాన్నా ! మనిషికి తోక వుంటుందా?
తండ్రి : ఉండదు.
కొడుకు : మరి మా టీచరు, నీకు పాఠం చెప్పాలంటే తల ప్రాణం తోకకి వస్తుంది అంటున్నారే?

-కె. వి. లక్ష్మి



# త్రిశూలం

పీరపల్లి వీణావాణి

అది.... ఆకాశంలో చంద్రుడు ఆఖరి శ్వాసను పీల్చుకొంటున్న వేళ.

గడియారంలోని మూడు ముళ్ళూ గమ్మత్తుగా కౌగిలించుకొనే వేళ. మనుషులందరూ సుషుప్తి స్మశానంలో కెళ్లి.... నిర్జీవ స్వప్న కపాలాలతో ఆడుకొనేవేళ. నిశ్శబ్దం తాండవించే ఆ అర్ధరాత్రివేళ....

కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న ఆ పాకలో....చీకట్లోకి చూపుల్ని పారేసి ఆలోచిస్తున్నాడు సింహాద్రి. అతని మనసులో అయిదారు గంటలనుండి సంఘర్షణ జరుగుతూనే ఉంది. తాను చేయబోయే పనిలోని మంచి చెడుల్ని బేరీజు వేసుకొంటున్నాడు.

అర్ధగంట గడిచిపోయింది.

ఆఖరిదమ్మును గట్టిగాలాగి బీడీముక్కను అవతల పారేశాడు సింహాద్రి. అతని పక్కగా....పదహారేళ్ళ వయసుదాటిన అతని కూతురు దుర్గ....గాఢంగా నిద్రపోతోంది. ఆ చీకట్లో.... స్పష్టంగా కన్పించని దుర్గముఖంవేపు కడుపు తీపి నిండిన కన్నుతో ఒక్క క్షణంచూసి.. దృఢమైన నిర్ణయంతో కూర్చున్న చోటు నుండి పైకి లేచాడు సింహాద్రి.

ఆ గుడిసె ద్వారానికి అడ్డంపెట్టిన వెదురు తడికను తీసుకొని...మెల్లగా గుడిసె వెలుపలికి వచ్చి నిలబడి చుట్టూ కలయ చూశాడు. బయట అంతా చీకటి ఆకలి లాంటి చీకటి....అజ్ఞానం లాంటి చీకటి....కన్ను పొడుచుకొన్నా ఏమీ కానరాని కటిక చీకటి. విషాదంగా ముగిసిన రసజీవుల శ్వాసలాగా వీస్తోందిగాలి. బయట....కొట్టాంలో గాదిలోని గడ్డిని తినే పశువుల మెడలలోని గంటల శబ్దం వినిపిస్తోంది. ఎక్కడో ఓ గుడ్లగూబ ఉండీ ఉండీ అరుస్తోంది.

ఏ యింట్లోనూ దీపపు కాంతిలేదు.

ఆ చీకట్లో మెల్లగా....చప్పుడుకాకుండా గంగమ్మగుడివేపు నడకను సాగించాడు సింహాద్రి. మనిషి ఉనికిని గమనించిన కొన్ని పక్షులు టప టపా రెక్కలుకొట్టుకొంటూ..ఎటో ఎగిరిపోయాయి. మెల్లగా గంగమ్మ గుడి దగ్గరికి చేరుకున్నాడు సింహాద్రి

గుడి తలుపులు తెరిచే ఉన్నాయి.

పేదవాడి ఆశలాగా....మిణుకు మిణుకుమంటూ వెలుగుతోంది గుడిలోని దీపం. గుడిలోపలికి అడుగు వేసేముందు.... తనను ఎవరైనా గమనిస్తున్నారేమోనని ఓ సారి చుట్టూ కలయ చూసి..గుడిలోపలికి అడుగులు వేశాడు సింహాద్రి.

ఆ గుడి బాగా పాడుబడిపోయింది.

ఆ గుడిలోపల నేలలోకి పాతి పెట్టిన త్రిశూలాలు చాలా ఉన్నాయి నిలవకుండా నేలమీద పడిపోయిన త్రిశూలాలను ఆక్కడే గోడకు ఆనించి పెట్టారు.

గంగమ్మ విగ్రహం ముందు నిలబడ్డాడు సింహాద్రి.

ఆ విగ్రహం ముఖం మీద సన్నగా దీపపు కాంతి పడుతోంది. నాలుగురోజుల క్రితం జరిగిన చిన్న జాతరలోగంగమ్మ విగ్రహానికి కట్టిన ఎర్రని కొత్త చీర